ఏటూరునాగారానికి బస్‌డిపో

బస్‌డిపోకు కేటాయించిన స్థలం

ఏటూరునాగారం, డిసెంబర్ 4 : ఎట్టకేలకు ఏటూరునాగారంలో బస్ డిపో ఏర్పాటుకు మోక్షం లభించింది. ఏటూరునాగారంలో బస్‌డిపో మంజూరు చేస్తున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ మేరకు మంజూరు ఉత్తర్వులను ఆయన బుధవారం విడుదల చేశారు. ఏటూరునాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయాలనే డిమాండ్ సుమారు 30యేళ్లుగా కొనసాగుతున్నది. 1996లోనే బస్ డిపో ఏర్పాటుకు స్థలం కేటాయించారు. ఇక్కడ బస్ స్టేషన్‌ను నిర్మించారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం చేశారు. గత ప్రభుత్వం బస్ డిపో నిర్మాణం కోసం అప్పటి స్వర్గీయ మంత్రి అజ్మీరా చందూలాల్ తన నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి రూ.కోటి కేటాయించారు. కానీ బస్ డిపో నిర్మాణ పనులు చేపట్టలేదు. కాగా, గత ఏడాది జరిగిన ఎన్నికల ముందు ఏటూరునాగారంలో బస్ డిపో ఏర్పాటు చేస్తామని సీతక్క హామీ ఇచ్చారు. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ప్రకటించారు. ప్రస్తుతం 60బస్సులతో బస్‌డిపో ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తున్నది. బస్‌డిపో మంజూరు చేయడంపై మంత్రి సీతక్క రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, బస్సు డిపో కార్యాచరణ సమితి సభ్యులు చిటమట రఘు, దే వేందర్, వావిలాల ఎల్లయ్య, కరం చందు గాంధీ, అయూబ్, రంజిత్, సులేమాన్, ముక్కెర లాలయ్య, జాస్తి శ్రీ కాంత్, కత్తెర శ్రీనివాస్, వల్స తిరుపతి పాల్గొన్నారు.

ఎక్కో పార్కు జిల్లాకు తలమానికం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4 : ఎకో పార్కు జిల్లాకు తలమానికమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ ఎకో పార్కును కలెక్టర్ రాహుల్‌శర్మ, అటవీశాఖ అధికారి నవీన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా అటవీశాఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారు మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కును అభివృద్ధి చేసి ప్రజలు వాకింగ్ చేసేందుకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 171సర్వే నంబర్‌లోని ఈ భూమి 774ఎకరాలున్నదని, ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్లకుండా ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నేడు అటవీశాఖ శాఖ కార్యక్రమాలు నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మొక్కలు నాటి ఎకో పార్కును ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, నోడల్ అధికారి అవినాశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

7న భూపాలపల్లికి మంత్రులు

కృష్ణకాలనీ : జిల్లాలో ఈ నెల 7న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రజాపాలన విజయోత్సవ సభలో మంత్రులు పాల్గొననున్నందున ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే జీఎస్ఆర్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేయనున్న సభా స్థలాన్ని ఆయన పరిశీలించారు. స్టేజీ ఏర్పాట్లను ఆర్‌అండ్‌బీ అధికారులు పర్యవేక్షించి, పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని సూచించారు. సభకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీపీఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్‌నాయక్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న జీఎం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4: వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం కృష్ణకాలనీ సింగరేణి మినీ ఫంక్షన్‌హాల్‌లో వృత్తి శిక్షణ తరగతులను ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి అధ్యక్షతన నిర్వహించగా జీఎం రాజేశ్వర్‌రెడ్డి, సేవా అధ్యక్షురాలు సునీత హాజరయ్యారు. టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్, ఫాషన్ డిజైనింగ్ కోర్సులను ప్రారంభించారు. అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీవైపీఎం క్రాంతికుమార్, సేవా సెక్రటరీ లక్ష్మి, సీనియర్ సేవా సభ్యులు, వృత్తి విద్యా కోర్సుల శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474, 8374999475
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఎస్సై ఆత్మహత్యపై వీడని సస్పెన్స్

- **మలుపు తిరుగుతున్న హరీశ్ సుసైడ్ ఘటన**
- **అనుమానాలు రేకెత్తిస్తున్న విచారణ తీరు**
- **దర్యాప్తు వివరాలు వెల్లడించని అధికారులు**

ఎస్సై హరీశ్(ఫైల్)

ములుగు, డిసెంబర్ 4(నమస్తేతెలంగాణ) : సమాజంలో శాంతి భద్రతలను కాపాడే రక్షణ భటులకే రక్షణ లేకుండా పోయే సంఘటనలు ములుగు జిల్లాలో చోటు చేసుకుంటున్నాయి. ఒక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో స్థాయి అధికారిగా విధులు నిర్వహిస్తూ అదే స్టేషన్ పరిధిలో ఎస్సై ఆత్మహత్య చేసుకొని నాలుగు రోజులు గడిచాయి. అయినప్పటికీ ఆయన ఆత్మహత్యకు గల కారణాలు తేలకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

జిల్లాలో ఇటీవల వరుస ఘటనలు..

వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెలలో మావోయిస్టులు ఇద్దరు అన్నదమ్ములను ఇన్‌ఫార్మర్ల పేరుతో నరికి చంపారు. ఈ ఘటన జరిగిన కొద్ది వ్యవధిలోనే ఈ నెల 1న ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు పోలీసుల కాల్పుల్లో మృతి చెందారు. మావోయిస్టుల మృతదేహాలు ఏటూరునాగారం మార్చురీలో ఉండగానే ఏటూరునాగారం మండలకేంద్రానికి 10కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేట్ రిసార్టులో ఎస్సై తనకు సన్నిహితంగా ఉండే సూర్యాపేట జిల్లా దుద్యాతండాకు చెందిన ఓ యువతితో బస చేసి 2వ తేదీన ఉదయం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై మృతదేహంపై ఓ యువతి పడి రోదించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పోలీసులు యువతిని అదుపులోకి తీసుకొ ని ఎస్సై కుటుంబ సభ్యులకు మాత్రం ఆత్మహత్యకు గల కారణాలు వెల్లడించకపోవడంతో వారు ములుగు ప్రభుత్వ దవాఖాన వద్ద పోలీసుల తీరును ఎండగడుతూ వాగ్వివాదానికి దిగి పో స్టుమార్టంను అడ్డుకున్నారు. చివరికి ఎస్సీ హామీతో పోస్టుమార్టంకు అంగీకరించారు. మంగళవారం ఎస్సై స్వగ్రామం వెంకటేశ్వర్లపల్లిలో అంత్యక్రియలు పూర్తయ్యాయి.

ఎస్సైతో ఉన్న యువతి

వలపు వలా..? పరువు కోసమా..?

సంచలనం కలిగించిన ఎస్సై ఆత్మహత్య ఘటన దర్యాప్తులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఘటన జరిగిన సమయంలో ఎస్సైతో ఉన్న యువతికి సంబంధించిన అనేక విషయా లు పోలీసుల దృష్టికి ఒక్కొక్కటి గా వస్తున్నట్లు తెలిసింది. ఆమె గతంలో ముగ్గురు యువకులను ప్రేమించి ప్రేమ పేరుతో దగ్గరై బ్లాక్‌మేయిల్ చేసి కేసులు పెట్టించినట్లు తెలిసింది. ఆమె వేధింపులు భరించలేక ఓ యువకుడు గతంలో ఆ త్మహత్య ప్రయత్నం చేయగా యువకుడి కుటుంబ సభ్యు ల ఫిర్యాదు మేరకు సదరు యువతిపై కేసు నమోదైనట్లు తెలిసింది. ప్రస్తుతం అదే యువతి కొద్దిరోజుల క్రితం వాజేడు ఎస్సైకి ఫోన్‌లో పరిచయమై ప్రేమ పేరుతో దగ్గరైనట్లు తెలిసింది. గతంలో సదరు యువతి ప్రేమ వ్యవహారాలు వాజేడు ఎస్సైకి తెలియడంతో కొంతకాలంగా ఆమెను దూరం పెట్టాడని సమాచారం. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు చూసిన పెళ్లి సంబంధానికి ఎస్సై హరీశ్ ఓకే చెప్పి ఈ నెల 14న ఎంగేజిమెంట్‌కు కూడా సిద్ధమైనట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న దుద్యాతండా యువతి ఆత్మహత్య ఘటనకు రెండు రోజుల ముందు వాజేడు స్టేషన్‌కు చేరుకున్నట్లు సమాచారం. తాను గర్భవతినని, దానికి నువ్వే కారణమని ఎస్సై హరీశ్‌ను భయపెట్టినట్లు తెలిసింది. విషయం బయటకు రాకుండా యువతిని ప్రాదేయపడినా వినకపోవడంతో ఎస్సై తీవ్ర మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకోవడం అందరినీ కలచివేసింది. కాగా, పోలీసులు అదుపులోకి తీసుకున్న సదరు యువతిని సోమవారం సాయంత్రం ఇద్దరు ఉమెన్ కానిస్టేబుల్స్‌తో స్వగ్రామానికి తరలించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే యువతిని విచారించిన అధికారులు ఆ విషయాలను ఇంత వరకు బయట పెట్టలేదు. దీంతో ఎస్సై ఆత్మహత్యకు బలమైన కారణాలు ఏమిటి అనేది ఇంకా తేలలేదు. ఉన్నతాధికారులు స్పందించి కారణాలను నిగ్గు తెల్చాలనే చర్చ జిల్లాలో కొనసాగుతున్నది. ఏది ఏమైనా ఎస్సై బలవన్మరణం ఆ శాఖలోని అధికారులను, సిబ్బందిని తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసిందనే చెప్పవచ్చు.

కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్ల ధర్నా

ములుగురూరల్/భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4 : ఆశ వర్కర్లకు పిక్స్‌డ్ వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ములుగు, భూపాలపల్లి కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనాన్ని అందిస్తామని హామీ ఇచ్చి మాట నిలుపుకోలేదని అన్నారు. అదేవిధంగా మేడారం జాతరతోపాటు ఎన్నికల డ్యూటీ వేతనాన్ని కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ములుగులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, గుండెబోయిన రవిగౌడ్, ఆశవర్కర్ల రాష్ట్ర కార్యదర్శి నీలాదేవి, ప్రభావతి, నాగమణి, శ్రావ్య, సరిత, సత్యవతిదేవి, పూర్ణ, ఉషా, రాజ్యలక్ష్మి, సుధా, చంద్రకళ, సరోజన, సంధ్య, భూపాలపల్లిలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేశ్, తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు కొండ లక్ష్మి, ఆకుదారి రమేశ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, నాయకులు రాజేందర్, సీహెచ్ రవికుమార్, క్యాతం విజయ, కుంచాల రాధిక, కుమారి, రమ, జయప్రద, శారద, సునీత, రామ్‌జ్యోతి, భారతి పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డీడీ

తాడ్వాయి, డిసెంబర్ 4 : మండలంలోని కొడిశాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం బుధవారం తనిఖీ చేశారు. వసతి గృహంతోపాటు డైనింగ్ హాల్, వంట గది, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం వేడి భోజనం అందించాలని వార్డెన్‌ను ఆదేశించారు. విద్యార్థులు అనారోగ్య బారిన పడితే వెంటనే పక్కనే ఉన్న పీహెచ్‌సీకి తీసుకెళ్లాలని ఎన్ఎన్ఎం సుధారాణికి సూచించారు. 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించిందే కృషి చేయాలని హెచ్ఎం దేవదాసుకు సూచించారు. ఆయన వెంట వార్డెన్ చందా కోటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు రవీందర్, జగపతిరావు, అశోక్, లక్ష్మయ్య, కృష్ణయ్య, సాంబయ్య, భాస్కర్, ఆదినారాయణ ఉన్నారు.

మహారుద్రయాగం చేస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

రామప్పలో మహారుద్రయాగం

వెంకటాపూర్, డిసెంబర్ 4 : రామప్ప దేవాలయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం మహారుద్రయాగం, అన్నదానం నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహారుద్రయాగంను వేదపండితులు కోమళ్లపల్లి సంపత్‌కుమార్, అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్‌లు ఘనంగా నిర్వహించారు. అనంతరం 500మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బండి శ్రీనివాస్, మిల్కూరి అయిలయ్య, తడండ్ల గోపాల్, శంకర్, రాజేందర్, తిరుపతి, దేవాదాయశాఖ సిబ్బంది అవినాష్, ఎం సంతోష్, జీ సంతోష్, దామోదర్, రత్నకుమారి పాల్గొన్నారు.

కొత్త బొగ్గు గనులు రాకుంటే మనుగడ కష్టమే

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4 : నూతన బొగ్గు గనులు రాకుంటే సింగరేణి మనుగడ ప్రమాదకరమని, ఈ విషయంపై నవంబర్ 28న జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించినట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం కేటీకే 6 ఇంక్లైన్‌లో గనిపై ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించగా రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి పెరగడానికి కార్మికులకు ఇన్సెంటివ్ విధానాన్ని అమలు చేసి ప్రోత్సాహక బహుమతులు అందించాలన్నారు. కార్మికుల సొంత ఇంటి కల, మారు పేర్లతో ఉన్న వన్‌టైంసెటిల్‌మెంట్ కింద సరిచేయాలని, కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచెందర్, నూకల చంద్రమౌళి, హకీం, లక్ష్మణమూర్తి, గోవర్ధన్, కార్మికులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

జ్వాలా ట్రస్టు బృందానికి సన్మానం

మంగపేట, డిసెంబర్ 4 : ఇటీవల జ్వాలా చారిటబుల్ ట్రస్టు జాతీయి స్థాయిలో అవార్డు అందుకున్న విషయం విదితమే. ఈ సందర్భంగా జ్వాలా ట్రస్టు అధ్యక్షుడు కోడెల నరేశ్, కార్యదర్శి మునిగాల రాకేశ్, గౌరవ సలహాదారుడు కోలగట్ల నరేశ్‌రెడ్డి, సయ్యద్‌బాబా, గగ్గూరి మహేశ్ బృందాన్ని బుధవారం జనవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమ్మారావు పాల్గొన్నారు.

డీఈవో తనిఖీ

వాజేడు, డిసెంబర్ 4 : మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కేజీబీవీ) బాలికల విద్యాలయంను బుధవారం డీఈవో ఫాణిని సందర్శించారు. హాస్టల్ పరిసరాలతోపాటు విద్యార్థులకు అందించే భోజనం, రైస్, కూరగాయలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల అటెండన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే టెస్ట్ నిర్వహిస్తున్న ఎంపీయూపీఎస్ కొప్పుసూరు పాఠశాలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో తేజావత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో క్రీడా పోటీలు

ములుగురూరల్, డిసెంబర్ 4 : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలతోపాటు సాహిత్య కార్యక్రమాలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ మల్లేశం తెలిపారు. గణిత శాస్త్ర అధ్యాపకుడు జె. శంకర్ ఆధ్వర్యంలో రన్నింగ్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

సమస్యలకు నిలయాలుగా ఆశ్రమ పాఠశాలలు

బీఆర్ఎస్‌వీ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి రమేశ్

భూపాలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఉల్లిగడ్డలను పరిశీలిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆశ్రమ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని బీఆర్ఎస్‌వీ జిల్లా ఇన్‌చార్జి మోటపోతుల రమేశ్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్‌వీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భూపాలపల్లి మండలంలోని స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య, ఉడికీ ఉడకని అన్నం, డ్రైనేజీ సమస్య, వాష్ రూమ్‌ల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు సెగ్గం దినేశ్, రాము, అమృత అశోక్, కార్తీక్, రజినీకాంత్ పాల్గొన్నారు.

ముగిసిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష

కాటారం, డిసెంబర్ 4 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిర్వహించిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఎన్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో 3, 6, 9వ తరగతి విద్యార్థులకు వివిధ అంశాలపై రాత పరీక్షను నిర్వహించారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను తెలుసుకునేందుకు జాతీయ స్థాయిలో ఈ పరీక్షను నిర్వహించారు. మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్, కేజీబీవీ స్కూల్, దేవరాంపల్లి, దామెరకుంట ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ ఏఎస్ పరీక్ష జరుగుతున్న తీరును ఎంఈవో శ్రీదేవి పరిశీలించారు. అనంతరం విద్యార్థులు రాసిన పరీక్ష పేపర్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఏఎస్ మండల కో-ఆర్డినేటర్ శ్రీధర్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ సుదర్శన్, అబ్జర్వర్లు సతీష్, రాజబాపు, రవీందర్, ఎన్యూమరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో నాస్ పరీక్షలు

మంగపేట : మండలంలోని 11పాఠశాలల్లో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(నాస్) కు సంబంధించిన పరీక్షలు నిర్వహించినట్లు ఎంఈవో మేనక తెలిపారు. పలువురు హెడ్మాస్టర్లు, 11మంది పరిశీలకులు, 21మంది ఫీల్డ్ ఇన్వెస్టర్లు పాల్గొన్నట్లు ఆమె వివరించారు.

ప్రజాధనంతో కాంగ్రెస్ సంబురాలు

మొగుళ్లపల్లి, డిసెంబర్ 4 : ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే కాంగ్రెస్ ప్రజాధనంతో సంబురాలు చేసుకుంటున్నదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై నిర్వహించిన బైక్ ర్యాలీకి ఆమె హాజరై ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ వంద రోజుల్లో గ్యారెంటీలు పూర్తి చేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పి నెరవేర్చలేదన్నారు. దానికి నిరసనగా ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేసిట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం శిలాఫలకాలతో సరిపెడుతున్నారని, అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చెవ్వ శేషగిరి, యాత్ర ప్రముఖ్ వెన్నంపల్లి పాపన్న, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగపురి రాజమౌళిగౌడ్, పార్లమెంట్ కోకన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు, భూపాలపల్లి అసెంబ్లీ కన్వీనర్ మోరె రవీందర్‌రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గలీఫ్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు జగ్గయ్య, నాయకులు పాల్గొన్నారు.

'సీఆర్‌టీ నోటిఫికేషన్ రద్దు చేయాలి'

మంగపేట, డిసెంబర్ 4 : ఐటీడీఏ డీడీ పోచం జారీ చేసిన సీఆర్‌టీ నోటిఫికేషన్ రద్దు చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మాట్లాడారు. ఈ నోటిఫికేషన్ 5వ షెడ్యూల్డ్ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఉందన్నారు. ప్రతి నోటిఫికేషన్ ఆదివాసులతోనే భర్తీ చేయాలని, ఐటీడీఏలో చాలా యేళ్లపాటు జాబ్ చేస్తున్న వారిని బదిలీ చేయాలని కోరారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ షెడ్యూల్డ్ చట్టం అమలు చేయకపోతే డిసెంబర్ 11న ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తామన్నారు. సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక లక్ష్మణ్, తుడుందెబ్బ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్సం రమేశ్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు పోలెబోయిన నాగార్జున, వంశీ, రాంబాబు, ఆదినారాయణ పాల్గొన్నారు.

పేదలకు విద్య, వైద్యం, ఇండ్లు ఉచితంగా ఇవ్వాలి

జిల్లా కేంద్రంలో దీక్ష చేస్తున్న డీఎస్పీ నాయకులు

కృష్ణకాలనీ, డిసెంబర్ 4 : పేద ప్రజలందరికీ ఉచితంగా విద్య, వైద్యం ఇవ్వడంతో పాటు ఉండడానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ సెంటర్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు, వారి అర్హతను బట్టి ఉపాధి కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో పాటు ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, 200 గజాల స్థలంలో 4 గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, నాయకులు చెన్నూరి నరసింహ, గుండ్ల ఓంకార్, బండారి దశరథం, మోకిడి అశోక్, అంతడుపుల సాత్విక్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ములుగురూరల్, డిసెంబర్ 4 : టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ములుగు మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుపతయ్య, ఉపాధ్యక్షుడిగా హనుమంతరావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా హేమలత, ప్రధాన కార్యదర్శిగా శివరామ్, కోశాధికారిగా మల్లయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు సాంబమూర్తి, వెంకటస్వామి, ఐయోజ్‌ఖాన్, భారతీ, చంద్రమౌళి, యాదగిరి, వాసుదేవరెడ్డి, వెంకటస్వామి, శరత్, రామ్‌కుమార్, మానస తదితరులు ఉన్నారు.

కారు, ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికి గాయాలు

టేకుమట్ల, డిసెంబర్ 4 : కారు, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. రేగొండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన లింగంపెల్ల